ప్రజల మాట ప్రగతి బాట

ఎల్బీనగర్ నియోజకవర్గం

సుధీర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలి

మాట్లాడుతున్న తెలంగాణ బీసీ సంఘాల జేఏసీ చైర్మన్ ఓరుగంటి వెంకటేశ్ గౌడ్

ఎల్బీనగర్, మార్చి 26 : ఎల్బీనగర్ ప్రజల కోసం, ప్రజల మధ్యన ఉంటూ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసిన ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని తెలంగాణ బీసీ సంఘాల జేఏసీ చైర్మన్ ఓరుగంటి వెంకటేశ్ గౌడ్ అన్నారు. ఎల్బీనగర్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పది సంవత్సరాలుగా ఎల్బీనగర్ నియోజకవర్గంలోని ప్రజల సాదకబాధకాల్లో పాటుపంచుకోవడంతో పాటుగా వారి సమస్యలు తీర్చిన నాయకుడన్నారు. ఆస్తిపన్ను తగ్గింపజేయడంతో పాటుగా ఎస్ఎన్‌డీపీ పనులు, ఎస్ఆర్‌డీపీ పనులు చేసి ప్రజల ఇబ్బందులను తొలగించిన నాయకుడు సుధీర్‌రెడ్డి అన్నారు. నియోజకవర్గం ఎల్లలు తెలియని మధుయాష్కీ గౌడ్ ఈ ప్రాంతానికి ఏమి చేస్తాడన్నారు. సమావేశంలో నందికంటి చంద్రశేఖర్, శ్రావణ్‌కుమార్, ఎల్బీనగర్ బీఆర్ఎస్ మహిళా విభాగం అధ్యక్షురాలు రంగేశ్వరి పాల్గొన్నారు.

సుధీర్‌రెడ్డికి మద్దతుగా సతీమణి ప్రచారం

ప్రచారం నిర్వహిస్తున్న సుధీర్‌రెడ్డి సతీమణి దేవిరెడ్డి కమలా సుధీర్‌రెడ్డి

మన్సూరాబాద్, నవంబర్ 26: బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డికి మద్దతుగా ఆయన సతీమణి దేవిరెడ్డి కమలా సుధీర్‌రెడ్డి ఆదివారం మన్సూరాబాద్ డివిజన్‌లో జోరుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సహారాస్టేట్స్ కాలనీ పెద్ద పార్కులో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆమె హాజరై పది సంవత్సరాలుగా సీఎం కేసీఆర్ చేపట్టిన అభివృద్ధి పనులను వివరించారు. సహారాస్టేట్స్‌కాలనీ మెయింటెనెన్స్ కమిటీ అధ్యక్షుడు కరణం శ్రీకాంత్, రెడ్డి సంఘం అధ్యక్షుడు రవీందర్‌రెడ్డి, సుధాకర్ రెడ్డి, విజయ, కల్పన, మంజుల, లక్ష్మి, రాధ, నాయకులు కంచర్ల రాకేశ్ రెడ్డి, సూరజ్ పాల్గొన్నారు.

మన్సూరాబాద్ డివిజన్ బీఆర్ఎస్ మహిళా విభాగం అధ్యక్షురాలు కొసనం ధనలక్ష్మి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డికి మద్దతుగా ఆదివారం శివంహిల్స్‌కాలనీ, లక్ష్మీభవానీకాలనీ, సిరి హిల్స్‌కాలనీ, టీనగర్, ఎల్లారెడ్డికాలనీల్లో జోరుగా ప్రచారం నిర్వహించి కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. నాయకులు కొసనం వెంకట్‌రెడ్డి, వసంత, పెద్ద రంగారెడ్డి, బిక్షంరెడ్డి, నవ్య, సుజాత, సూరికంటి సతీష్‌రెడ్డి, లింగారెడ్డి, శ్యామల, ధనలక్ష్మి, స్వాతి, సిందూజ, మహిపాల్ రెడ్డి, సత్యం తదితరులు పాల్గొన్నారు.

మంగళ హారతులతో బీఆర్ఎస్ అభ్యర్థి సుధీర్‌రెడ్డికి స్వాగతం పలుకుతున్న మహిళలు

బీఆర్ఎస్ అభ్యర్థి దేవిరెడ్డి సుధీర్‌రెడ్డికి స్వాగతం పలుకుతున్న మహిళలు

మరోసారి ఆశీర్వదించండి

- నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేశా
- ఇంటింటికీ ప్రచారంలో ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి

హయత్‌నగర్, నవంబర్ 26 : ఎల్బీనగర్ నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేశా, కారు గుర్తుకు ఓటువేసి మరోసారి ఆశీర్వదించాలని బీఆర్ఎస్ పార్టీ ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి అభ్యర్థించారు. ఆదివారం ప్రచారంలో భాగంగా హయత్‌నగర్ డివిజన్‌లోని హుడాసాయినగర్ కాలనీ నుంచి భాగ్యలత వరకు దాదాపు 20 కాలనీల్లో స్థానిక నాయకులతో కలిసి ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి ఇంటింటికీ పాదయాత్రతో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సుధీర్‌రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలో ప్రధాన సమస్యలను పరిష్కరించామని తెలిపారు. మిగిలిన వాటిని దశలవారీగా పరిష్కరిస్తామన్నారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ సామ తిరుమలరెడ్డి, బీఆర్ఎస్ డివిజన్ మాజీ అధ్యక్షుడు గుడాల మల్లేశ్ ముదిరాజ్, ఉపాధ్యక్షులు గుజ్జ జగన్మోహన్‌రెడ్డి, ఏర్పుల దేవ ప్రసన్నకుమార్, గుత్తా లక్ష్మారెడ్డి, సీనియర్ నాయకులు దీపావళి శ్రావణ్ కుమార్, మహిళా అధ్యక్షురాలు అంజలి, యాదమ్మ, ఉమ, జ్యోతిరెడ్డి, ఆయా కాలనీవాసులు పాల్గొన్నారు.

కటింగ్ చేస్తూ ఎన్నికల ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే,బీర్ఎస్ అభ్యర్థి దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి

తొమ్మిదేండ్లలో అద్భుతమైన ప్రగతి...

ఎల్బీనగర్, మార్చి 26 : కాంగ్రెస్‌కు ఓటు వేస్తే అభివృద్ధి ఆగిపోతుందని, బీఆర్ఎస్ తొమ్మిదేళ్ల పాలనలో అద్భుతమైన ప్రగతి సాధించిందని ఎల్బీనగర్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి అన్నారు. ఎల్బీనగర్ నియోజకవర్గంలోని హయత్‌నగర్ డివిజన్‌లోని 20కాలనీల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సుధీర్‌రెడ్డి మాట్లాడుతూ 50 సంవత్సరాలు అధికారంలో ఉండి కాంగ్రెస్ సాధించలేనిది, తొమ్మిదేళ్ల పాలనలో బీఆర్ఎస్ సాధించిందన్నారు. ఎల్బీనగర్ నియోకవర్గంలో బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు చెప్పుకునేందుకు ఏమీ లేకపోవడంతో కళ్లబొల్లి మాటలు మాట్లాడుతున్నారని అన్నారు. ఎల్బీనగర్ ప్రజలు తనను ఆశీర్వదించి గెలిపిస్తే రెట్టింపు ఉత్సాహంతో అభివృద్ధి చేస్తానన్నారు. నియోకవర్గం సమస్యలు, ఎల్లలు తెలియని నాయకులు ఓట్ల కోసం వస్తున్నారని, ప్రతి గల్లీ తెలిసిన తనను ఆశీర్వదించి ఓటు వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ సామ తిరుమల్‌రెడ్డి, భాస్కర్ సాగర్, గుడాల మల్లేశ్, గుత్తా లక్ష్మణ్‌రెడ్డి, శ్రావణ్, అంజలి గౌడ్, గుజ్జ జగన్మోహన్, శ్రీకాంత్, జైపాల్‌రెడ్డి, సత్తిరెడ్డి, సుధీర్, సరళ, యాదమ్మ, ఉమ, జ్యోతిరెడ్డి, అంజిరెడ్డి, మల్లారెడ్డి, సుదర్శన్‌రెడ్డి, జలంధర్ పాల్గొన్నారు.

గౌడ, శెట్టి బలిజ వన భోజనాల కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

అన్ని వర్గాల సంక్షేమానికి కృషి

రాష్ట్రంలోని అన్ని వర్గాల సంక్షేమానికి బీఆర్ఎస్ ప్రభుత్వం కృషి చేసిందని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి అన్నారు. వనస్థలిపురంలో ఆదివారం జరిగిన గౌడ, శెట్టి బలిజ వనభోజనాల కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కుల, మత, ప్రాంతీయ బేధాలు లేకుండా ఉత్తమమైన పాలనను సీఎం కేసీఆర్ అందించారన్నారు. సంక్షేమం అభివృద్ధిని సమపాళ్లలో చూపించామన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ ఎల్బీనగర్ ఇన్‌చార్జి ముద్దగౌని రామ్మోహన్‌గౌడ్, మాజీ కార్పొరేటర్ లక్ష్మీప్రసన్న, పీవీవీ సత్యనారాయణ, యాదయ్యగౌడ్, బాలరాజు, శ్యామ్, దేవేందర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

సుధీర్‌రెడ్డికి మద్దతుగా ప్రచారం

ఓటు అభ్యర్థిస్తున్న సతీశ్‌కుమార్ గౌడ్, మాలధారణ స్వాములు

ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకుడు మైసయ్య

ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

ఎల్బీనగర్, మార్చి 26 : ఎల్బీనగర్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ జెండాను ఎగురవేస్తామని ఎల్బీనగర్ బీఆర్ఎస్ ఇన్‌చార్జి ముద్దగౌని రామ్మోహన్ గౌడ్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా బీఆర్ఎస్ అభ్యర్థి దేవిరెడ్డి సుధీర్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ లింగోజిగూడ డివిజన్‌లో మాజీ కార్పొరేటర్ ముద్రబోయిన శ్రీనివాస్‌రావుతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మాజీ కార్పొరేటర్ ముద్రబోయిన శ్రీనివాస్‌రావు, మాజీ కౌన్సిలర్ మల్లారపు శ్రీనివాస్ రావు, డివిజన్ అధ్యక్షుడు వరప్రసాద్ రెడ్డి, కందికంటి శ్రీధర్ గౌడ్, నర్సింహ గుప్తతో పాటుగా పలువురు నాయకులు పాల్గన్నారు.

ప్రచారం చేస్తున్న ఎల్బీనగర్ బీఆర్ఎస్ ఇన్‌చార్జి ముద్దగౌని రామ్మోహన్ గౌడ్

నాగోలు డివిజన్‌లో బీఆర్ఎస్‌కు భారీ మెజార్టీని అందిస్తామని మాజీ సర్పంచ్, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు గోల్కొండ మైసయ్య అన్నారు. నాగోలు డివిజన్‌లోని బస్తీల్లో ఎస్సీ ఉప కులాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో బీఆర్ఎస్ అభ్యర్థి దేవిరెడ్డి సుధీర్‌రెడ్డికి మద్దతుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. జోగు రాములు, రుద్రాల స్వామి,గంగం శివశంకర్, మల్లెపాక యాదగిరి, , కడారి పెంటయ్య, డప్పు వినోద్, రాసమల్ల శ్రీనివాస్, లోకేష్, ఏర్పుల యాదయ్య, ఏర్పుల గాలయ్య, కొమ్ము బాబు, వేణు, అనిత, నిర్మల, విజయలక్ష్మీ, కాటేపాక రవి, హరి, లింగం, సగ్గు శంకర్, డప్పు పోచయ్య, శ్రీకాంత్, విజయలక్ష్మీ, జోగు కృష్ణ, బాలాజీ గైక్వాడ్, రాము, రేవంత్, రాజేశ్ పాల్గొన్నారు.

చంపాపేట, నవంబర్26: ఎల్బీనగర్ నియోజకవర్గ అభివృద్ధి కోసం నిరంతరం పాటుపడే బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి దేవిరెడ్డి సుధీర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని బీఆర్ఎస్ సీనియర్ నేత కర్మన్‌ఘాట్ హనుమాన్ ఆలయ చైర్మన్ నల్ల రఘుమారెడ్డి అన్నారు. ఆదివారం ఆయన ఆధ్వర్యంలో సుధీర్‌రెడ్డికి మద్దతుగా చంపాపేట డివిజన్ పరిధిలోని మారుతి నగర్, శివారెడ్డి అపార్ట్‌మెంట్ సుల్తాన్ వాల్వా, అంబేద్కర్‌వాడ, రాజిరెడ్డి నగర్, ఎస్‌జీఆర్ కాలనీ, దుర్గాభవానీ నగర్ కాలనీలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు.